నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 05, మే 2024 పేజీలు: 04



# గెలుపు దిశలో ఈటెల పరుగు



- రోజురోజుకు పెరుగుతున్న ఆధరణ
- అటు ప్రచారం.. ఇటు చేరికలు
- 7అసెంబ్లీ సెగ్మెంట్లలో అనుకూల పవనాలు
- కాషాయం పెద్దలచే సభలు, రోడ్‌షోలు
- అలుపెరుగని ప్రచారంలో ఈటెల రాజేందర్
- దేశంలోనే పెద్ద లోక్‌సభ.. అందరి చూపు ఇటువైపే..
- గెలిస్తే కేంద్రమంత్రి పదవి ఖాయం!

(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)
మల్కాజిగిరి, మే 04:

ఈటెల మాటల తుటాలను సంధించి, ప్రతిపక్షాలపై ప్రశ్న వర్షం కురిపిస్తు.. మల్కాజిగిరిని ఏలేందుకు వడి వడి అడుగులు వేస్తున్నాడు ఈటెల రాజేందర్. మొక్కవోని ఉత్సహం.గుండె నిండా ఆత్మవిశ్వాం నింపుకొని ఎండను లెక్కచేయ కుండా 7అసెంబ్లీ సెగ్మెంట్లైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లా పూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, లాల్ బహదూర్ నగర్ రంగారెడ్డి, సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ తదితర ప్రాంతలలో కలియ తిరుగుతున్నాడు. ఉద్యమ నేపథ్యం నాయత్వ లక్షణాలు, మాటల తీరు, అందరిని ఆకట్టుకుంటుంది. అవినీతికి ఆమడదూరంలో పారదర్శకంగా మోది పాలనను ఈటెల రాజేందర్ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాడు.

మల్కాజిగిరి లోక్ సభ స్థానం పరిధిలో 37,80,453 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 19,45,624 మంది పురుషులు కాగా.. 18,33,430 మంది మహిళలు, 542 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. మల్కాజిగిరిలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లు లక్షమంది మిగతా 2లో..





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయి

వివరాలు 02లో..

# లక్ష మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## పాలమూరు ప్రజల రుణం తీర్చుకుంటా

- ఆగస్టు 15లోపు 2లక్షల రుణమాఫీ..
- హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండు
- మే 9లోపు 69లక్షల మందికి రైతుభరోసా
- గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి.. కర్రుకాల్చి వాత పెట్టాలి
- గద్వాల కేడీ వచ్చినా.. ఢిల్లీ నుంచి మోడీ వచ్చినా.. కాంగ్రెస్ గెలుపును ఆపలేరు
- కొత్తకోట కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్

వివరాలు 02లో..



# గెలుపు దిశలో ఈటెల పరుగు..





(మొదటిపేజీ తరువాయి..)

కంటే ఎక్కువ మంది ఉన్నారు. రాష్ట్రంలో మరే నియోజకవర్గంలోనూ ఇంత అంతరం లేదు. ఈటెల రాజేందర్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ రాజకీయ నేతల్లో ఒకరు.ఆయనను స్వయంగా చూడకున్న ఆయన పేరు వినని వారు తెలంగాణలో బహుకొద్ది మంది ఉండవ చ్చు. ఎందుకంటే ఆయన ఒక ఉద్యమ నేత.ఏ పార్టీలో ఉన్న తనకు కంటూ ఒక ప్రత్యేకతను ఏర్పచుకుంటాడు. మొన్న జరిగిన అసెంబ్లీలో కొద్ది పార్టీ తేడాతో రెండు ప్రాంతాల్లో ఓటమి చవిచే సిన ఆయన ప్రతిభను గుర్తించిన బీజేపీ పెద్దలు మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుండి బరిలో నిలిపారు. అయితే వారి నమ్మకాన్ని వమ్ముచేయనని ఈటెల రాజేందర్ ప్రతినభూనినాడు. ఎండలను సైతం లెక్కచేయకుండ అలుపెరుగకుండ ప్రచా రాన్ని కొనసాగిస్తున్నాడు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం దేశంలో పెద్దది ఇక్కడకు ఇప్పటికే బీజేపీ పెద్దలు వచ్చి సభలు, రోడ్‌షోలు నిర్వహించారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుండి ఈటెల రాజేందర్ కచ్చితంగా గెలిచి తీరుతారని కమలం పెద్దలు ధీమాలో ఉన్నట్లు సమాచారం

పార్టీలో చేరికలు... అన్ని నియోజక వర్గాలో ఈటెల రాజేందర్,ఇతర నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికలప్రచారాన్ని నిర్వహిస్తున్నారు . మరో పక్కా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి వచ్చే నాయకులను, కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించి కాషాయ కండువ కప్పుతున్నాడు. కచవానిసింగారం, సుప్రభాత్‌టౌన్‌షిపలో ఈటల సమక్షంలో మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శి ప్రభంజన్‌గౌడ్, కౌన్సలర్ గొంగ్గళ్ళ మహేష్, నాయకులు అచ్చిని నర్సింహ్మ, బసవ రాజుగౌడ్, శివరాజ్‌గౌడ్, సురేష్, శంకర్, దినేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మల్కాజిగిరికి చెందిన టీడీపీ నాయకులు, అడ్వకేట్ సుధీర్, ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు రాకేష్ తదితరులు ఈటల సమక్షంలో పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌యాదవ్, భాను, కృష పాల్గొన్నారు. అదేవిధంగా మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, నాయకులు లింగరావు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చంద్రపురి కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్‌లో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుండి ఈటెల రాజేందర్ గెలిస్తే కేంద్రమంత్రి మండలి చోటు దక్కుతాదని అభిప్రాయం వెలువడుతోంది.అయితే ఈటెల రాజేందర్ గెలుపే లక్ష్యంగా అన్ని శక్తులు వడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాడు.ఆయన కలగొపుతనం, సుడిగాలి పర్యటన గెలుపుకై ఈటెల రాజేందర్ చేసే ప్రచార హోరును చూసిన పలువురు ఈటెల గెలుపే ఖాయమంటున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)మే 04:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూర్ పిహెచ్ సి గార్ల శనివారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూరు సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. తరువాత అన్ని కార్యక్రమాల పైన చర్చించడం జరిగింది. ముల్కనూరు ప్రా. ఆ. కేం అన్ని జాతీయ కార్యక్రమాలలో 100% సాధించాలని లేనిచో సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలని సిబ్బందిని కోరడం జరిగింది. కావలసిన మందులు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు కావలసినన్ని అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఫార్మసీ,ల్యాబ్ లను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ పృధ్వి, ఫార్మసిస్ట్ శ్రీదేవి,హెచ్.వీ పద్మ మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారు. తరువాత గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను సందర్శించడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటి సదుపాయాలు సేవలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. వార్డులు డెలివరీ గదిని ఇతర రూములను పరిశీలించి తగిన సూచనలు చేశారు. నార్మల్ డెలివరీలు తప్పకుండా సి హెచ్ సి లో చేయాలని చెప్పారు, అలాగే ఎండాకాలంలో అవసరమైన మందులు ఓ ఆర్ఎస్ మొదలైనవి తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ హనుమంతరావు నర్సింగ్ ఆఫీసర్లు స్వాతి,మొదలైన వారు పాల్గొన్నారు. అనంతరం గార్ల పట్టణంలోని హర్ష డయాగ్నస్టిక్స్ సెంటర్, సాయి ప్రథమ చికిత్స కేంద్రం లను సందర్శించడం జరిగింది. వీటిలో అర్హత లేకున్నా, పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న హర్ష డయాగ్నొస్టిక్ సెంటర్ కు నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బి కళావతి బాయి కావేటి మంగమ్మ ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఒ , బి. మహేందర్ రెడ్డి ఆరోగ్య విద్య బోధకులు పాల్గొన్నారు.

## లక్ష మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరాలి..

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాలలో లక్ష మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మూడు రంగుల కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తకోటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ జన్మలో ఎంత చేసిన పాలమూరు ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పాలమూరు ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. గద్వాల నుంచి కేడి వచ్చిన... ఢిల్లీ నుంచి మోడీ వచ్చిన లక్ష మెజారిటీతో మూడు రంగుల జెండా ఎగరవేస్తారని విశ్వాసం కలిగిందని అన్నారు. 13 సంవత్సరాల వయసులో వనపర్తి లో ఏడవ తరగతి చదవడం మొదలుపెట్టిన తనకు 40 ఏళ్లుగా వనపర్తితో కొత్తకోటతో అవినాభావ సంబంధం ఉందని అన్నారు. ఇంటర్ చదువుతున్న రోజుల్లో వనపర్తిలో ఎమ్మెల్యేగా పోటీచేసిన చిన్నారెడ్డి గెలుపు కోసం ఈ ప్రాంత గల్లీ గల్లీలో గోడల పై రాతలు రాశానని గుర్తు చేశారు. నల్లమలలో మారుమూల గ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో పుట్టిన తనకు సోనియా గాంధీ ఆశీర్వదించి సీఎం పదవి ఇచ్చిందని అన్నారు. పాలమూరు వాసి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయిన, 70 ఏళ్ల తర్వాత రెండో సీఎంగా తనకు అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. 2001లో మరి దశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన చిన్నారెడ్డి, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి లాంటి వారికే ఇలాంటి అవకాశం రాలేదని అన్నారు. పాలమూరు బిడ్డ సీఎం అయి 150 రోజులు గడవక ముందే పదవి నుంచి దింపాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. డీకే అరుణ రేవంత్ తనపై కక్ష కట్టాడని ఆరోపణలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మాట్లాడుతుందని అన్నారు. పాన్గల్‌లో జడ్పిటిసిగా, గద్వాల ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా చేసి రాజకీయ అవకాశాలు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీనీ ఓడించాలా అని ప్రశ్నించారు. కొడంగల్ ఎమ్మెల్యేగా ఓడిపోయిన తనకు మల్కాజిగిరి ఎంపీగా అవకాశం ఇచ్చి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా, నల్లమల బిడ్డను సీఎంగా చేసిన కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని అడగడం తప్ప అని అన్నారు. పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే చిన్నారెడ్డిని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా నియమించడం జరిగిందని అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పడం జరిగిందన్నారు, ఢిల్లీలో నిధులు తేవడానికి జితేందర్ రెడ్డిని ప్రత్యేక ప్రతినిధిగా నియమించడం జరిగిందని, వారిద్దరిని సమన్వయం చేసేందుకే వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. మాదిగ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మాదిగల ఏబిసిడి వర్గీకరణ చేయాలన్న, ముదిరాజులను బిసి–డి నుంచి బీసీ–ఏ లోకి మార్చాలన్న, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న, పాలమూరు– రంగారెడ్డికి జాతీయ హెూదా కావాలన్నా వంశీచంద్ రెడ్డిని పాలమూరు ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. డీకే అరుణ తుమ్మిల్ల పూర్తి చేయాలని మోడీని అడిగిందా? ఆర్డీఎస్ ను ఆధునికరించాలని అడిగిందా.. జూరాల నుంచి నీళ్లు రాకపోతే ప్రశ్నించిందా, ఆ రామన్ పాడుకు మరమ్మత్తులు చేయాలని అడిగిందా డీకే అరుణను ఎందుకు గెలిపించాలని అన్నారు. బిజెపిలో జాతీయ ఉపాధ్యక్షురాలుగా పదవి తెచ్చుకుని కర్ణాటకలో తమ వ్యాపారాలు సాఫీగా సాగించుకుంటున్నారని ఆరోపించారు.

### హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండు..

హరీష్ రావు దూలం లాగా పెరిగాడు గాని దూడకున్న బుద్ధి కూడా లేదని.. కురుమూర్తి స్వామి సాక్షిగా 2లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15 లోగా పూర్తి చేసి తీరుతానని హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. సిద్ధిపేటకు శని లాగా పట్టిన శనేశ్వర రావు నుంచి సిద్ధిపేట ప్రజలకు విముక్తి కల్పిస్తానని అన్నారు. రైతు భరోసా ఇవ్వలేదని కేసీఆర్ మాట్లాడుతున్నారని డిసెంబర్ నుంచే ప్రారంభమైందని మే తొమ్మిది లోపు 69 లక్షల మందికి రూ.7500 కోట్లు మంజూరు చేసి రైతు బరోసా పూర్తి చేస్తామన్నారు.

### బిజెపికి కర్రు కాల్చి వాత పెట్టాలి..

బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగితే, వరంగల్ రైల్వే కోచ్, ఐటీ కారిడార్, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా అడిగితే బిజెపి ఏమిచ్చిందని గాడిద గుడ్డు ఇచ్చిందని ఆరోపించారు. గాడిద గుడ్డు ఇచ్చిన బిజెపికి కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న

# కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలి



- అండగా ఉంటాం నివేదితను ఆశీర్వదించండి
- జైశ్రీరామ్ అంటే ఓట్లు పడతాయా: కేటీఆర్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

జనం గుండెల్లో ఉన్న నాయకుడు సాయన్న అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని అన్నానగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందితను కేటీఆర్ ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న లాస్యనందితను మృత్యువు వెంటాడిందన్నారు. లాస్యనందిత మృతి అందరినీ షాక్ కు గురి చేసిందన్నారు. ఒక కుటుంబంలో ఒకే ఏడాదిలో ఇద్దరూ తనువు చాలించడం చాలా బాధాకరమన్నారు. అలాంటి కుటుంబానికి అండగా నిలవాలని కంటోన్మెం ట్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నా పార్టీ ఆదేశానుసారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదిత బరిలో ఉన్నారని వెల్లడించారు. కాబట్టి సాయన్న, లాస్యనం దితను ఎలాగైతే గెలిపించారో నివేదితను కూడా అలాగే గెలిపించా లని కోరారు. నివేదితను గుండెలనిం డా ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ప్రజలకు అన్నివిధాలుగా తాము అండగా ఉంటామ న్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత.. కంటోన్మెంట్ ప్రజ లందరికీ కుటుంబసభ్యురా లిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాబట్టి కంటోన్మెంట్ లో గులాబీజెం డాను రెపరెపలాడించాలని కోరారు. కంటోన్మెంట్ తో పాటు మల్కాజ్ గిరి ఎంపీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ నే గెలిపించాలని కేటీఆర్ కోరారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితతో పాటు మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కూడా గెలిపించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

మరోవైపు కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడే మంచినీటికి కటకట ఏర్పడిందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండె అని స్పష్టం చేశారు. ఛోటే భాయ్, బడే భాయ్ మోసాలను చూశామని తేల్చిచెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఒకమాట, ఇక్కడ మరో మాట చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు బీజేపీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలను తిరస్కరించి%ొ% బీఆర్ఎస్ నే గెలిపించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ ఎంపీ ఎన్నికల్లో 10, 12 సీట్లలో బీఆర్ఎస్ ను గెలిపిస్తే కేసీఆర్ మరోసారి తెలంగాణ రాజకీయాలను శాసిస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు. రోడ్ షోకు అద్భుతమైన స్పందన లభించింది. ఎటు చూసినా గులాబీజెండాలే కనిపించాయి. జై కేసీఆర్ నినాదాలు ప్రతిధ్వనించాయి. నివేదితమ్మకే ఓటు అంటూ జనమంతా నినదించారు. కేటీఆర్ రోడ్ షోలో మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో పాటు కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, అనిత ప్రభాకర్, టి.ఎన్ శ్రీనివాస్, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, సాయన్న అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### కాంగ్రెస్ రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీగా

# కుంద మల్లికార్జున్ నియామకం

- పలువురు అభినందనలతో కాంగ్రెస్ నేతలు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మే 4:

అమ్రాబాద్ మండలం మాధవాని పల్లి గ్రామానికి చెందిన కుంద మల్లికార్జున్ కాంగ్రెస్ రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీగా నియమించినట్లు శనివారం జడ్చర్లలో జరిగిన సమావేశం లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి నియామిక పత్రం అందజేయడం జరిగింది. అచ్చంపేటలో యూత్ కాంగ్రెస్ పార్లమెంటు సెక్రటరీగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే అనేక కార్యక్రమాలలో ముందు వరసలో పాల్గొని పార్టి భలోపితం కోసం కృషి చేయడం పట్ల కుంద మల్లికార్జున్ సేవాలను గుర్తుంచిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పదవి ఇవ్వడం జరిగింది. కుంద మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సంధర్భంగా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, పలువు అభినందించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు కుంద మల్లికార్జున్ మర్యాదా పూర్వకంగా కలిసి సన్మానించి కృత్నతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డితో పాటు అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చెత్రు నాయక్, గారికి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొణిదెల రాము, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ లక్ష్మణ్, జిల్ల యూత్ కాంగ్రెస్ నేతలు పవణ్, కృష్ణ, శేఖర్ వెంకట్ యాదవ్, శివా అభీ, శివా శంకర్, యూత్ కాంగ్రెస్ నేతలు,తదితరులు పాల్గొన్నారు.





## కారు దిగి కాంగ్రెస్‌లో చేరిన నాచారం మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:


నాచారం డివిజన్ కు చెందిన మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, కుప్పల అశోక్ ముదిరాజ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశ్వద్ధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో

# సీఎంకి పోస్ట్‌కార్డులు పంపిన రైతులు

- అధికారం కోసం కాంగ్రెస్ అబద్ధపు హామీలు
- డిసెంబర్ 9న రైతులకు రుణమాఫీ ఇస్తా అన్న హామీ ఏమైంది






**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్)-మే 04:** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సిత్యతండా, తోపుచర్ల గ్రామాలలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెస్ ఎన్ని అబద్దాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెసోళ్లు సిద్దంగా ఉంటారని ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రుణమాఫీ పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం సీతయ్య తండా గ్రామ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యాలయానికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు పంపడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుబంధు సక్రమంగా ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాంకుడోత్ సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ రాయరపు వెంకన్న, మాదుగుల ఇస్తారి, సైదా తదితరులు పాల్గొన్నారు.

---

# సెంటిమెంట్ కాదు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యం

- నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యం: వంశ తిలక్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** గత పదిఏండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవనీతి, మోసాలు, అబద్దాలతో, ప్రజలను మోసం చేసి, ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని అలాంటివారికి కాకుండా, ప్రజాసంక్షేమం కోసం సేవ చేయటానికి మి ముందుకు వచ్చిన తనలాంటి వారికి ఓటు వేసి గెలిపించుకుంటారో ఆలోచించాలని, కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి వంశ తిలక్ అన్నారు. ఆరో వార్డులోని బీహెచ్ఈఎల్ కాలనీవాసుల తో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానుక నర్మద మల్లికార్జున ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అభ్యర్థి వంశ తిలక్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజల కు సేవ చేయడానికి తాను ముందుకు వచ్చా నని, తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి, ఇంతకు ముందు చేసిన వారు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని హెద్దేవా చేశారు. బెడ్ రూమ్ లో విషయంలో ఇతర సంక్షేమ పథకాల విషయంలో అవినీతి జరిగిందని ప్రతిరోజు ధర్నాలు గొడవలు అవుతున్నాయని అలాంటి వారికి అవకాశం ఇవ్వద్దని, ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూడా రోజుకో పార్టీ మారుస్తూ నిలకడ లేని వ్యక్తిగా పేరు పొందారని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు ఉపాధ్యక్షురాలు నర్మదా బిజెపి సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్, కాలనీవాసులు పలువురు పాల్గొని కాలనీలో వారికి ఉన్న ఇబ్బందులు ఈ సందర్భంగా వారిని అడిగిన సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు బిజెపికి సంపూర్ణంగా మద్దతిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.





---

## ఖాళీ అవుతున్న కారుకు ఓటు వేస్తే

# మురికి కాలువలో వేసినట్లే

- రిజర్వేషన్లు అన్ని రద్దు చేస్తానంటున్న బిజెపికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు
- చేతి గుర్తుకు ఓటేద్దాం మల్కాజ్గిరిని అభివృద్ధిని చేసుకుందాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిక సుధాకర్



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో రామంతపూర్ డివిజన్ లో ఇంద్రానగర్ కాలనీలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిక సుధాకర్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ 6 గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ పట్నం సునీత మహేందర్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అనంతరం ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా గరిక సుధాకర్ మాట్లాడుతూ ఖాళీ అవుతున్న కారు గుర్తుకు ఓటు వేస్తే మురికి కాలువ లో వేసినట్లేనని రిజర్వేషన్లు అన్నిటిని రద్దు చేస్తాం అంటున్న బిజెపి పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని బిజెపి బిఆర్ఎస్ దొందు దొందే అని ఆయన ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో ఏరువా అశోక్, గరిక ప్రభాకర్, శ్రీలత యాదవ్, ధనుష్, సాయితేజ, తిలక్ యాదగిరి సునీత తదితరులు పాల్గొన్నారు.






# రేపు కేటీఆర్ రోడ్ షో..

- విజయవంతం చేయండి
- ఉప్పల్ నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోని భద్రయ్య గార్డెన్స్ లో రేపు జరగబోయే కేటీఆర్ రోడ్ షో సభను విజయవంతం చేయడం కోసం మరియు బూత్ ఇన్చార్జిల, ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ జంగిర్ పాషా ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనం గెలిపించుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నాడు మల్కాజిగిరి పట్టించుకున్న పాపాన పోలేదు ప్రజలారా ఆలోచించండి ఆరు గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరి లో ఓటు హక్కు కూడా లేదు మల్కాజిగిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరి ని అభివృద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉంటా కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధి చేసుకుందాం ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, ఉద్యమ కారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు

# కృషి చేయాలి: సర్వే

**– సర్వే సత్యనారాయణ వాసంలో పార్టీ నాయకుల సమావేశం**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

పార్లమెంటు నియోజకవర్గంతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. నియోజకవర్గం లోని మహేంద్ర హిల్స్ లో సర్వే సత్యనారాయణ నివాసంలో ఏర్పా టు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి, ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఓటర్లు అత్యధికంగా తమ ఓట్లను కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపిస్తే తాను నియోజకవర్గని అభివృద్ధి చేస్తూ సమస్యల ను తీరుస్తానని, అందుబాటులో ఉంటానని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ప్రజల ఇబ్బందులు సమస్యలు తెలుసునని, వాటిపై అవగాహన ఉందని ఆమె చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని కాలనీల్లో, రోడ్లు వీధి దీపాలు, డబల్ బెడ్ రూమ్ విషయంలో, సంక్షేమ పథకాలు చాలా వెనకబడి ఉన్నారని వీటన్ని టినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మాజీ మంత్రి సర్వేసత్యనారాయణ మాట్లాడుతూ.. సునీత మహేందర్ రెడ్డిని, శ్రీ గణేష్ ను తప్పకుండా గెలిపించుకోవాలని, వారు గెలిస్తే నియోజకవర్గ%శీ% త్వరగా అభివృద్ధి చెందుతుందని ఇతర పార్టీ వాళ్లకు అవకాశం ఇవ్వరాదని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఆర్టీసీ చైర్మన్ సంజీవరెడ్డి, ముప్పిడి గోపాల్, మైనార్టీ నాయకుడు అయూబ్ ఖాన్, సామ్సన్ రాజు, గజ్వేల్ భరత్, తదితరులు మాట్లాడారు... ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆయిల్ పామ్ తోటలను కాపాడుకోవాలి

- మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–మే04:**

శనివారం తొర్రూరు, నెల్లికుదురు, మహబూబాబాద్ మండలాలలో ఆయిల్ పామ్ నర్సరీనీ, పలు ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న ఉద్యాన అధికారి సి.హెచ్. రాకేష్ సందర్శించి ఆయిల్ పామ్ నర్సరీల లో ఆయిల్ పామ్ తోటలలో వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యుర్ (పచ్చి రొట్ట ఎరువులు),అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి, పూ గుత్తులు తొలగింపు వంటి పలు సాంకేతిక సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతన రైతులు పంట మార్పిడి చేసి, మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు రాములు, ప్రశాంత్,రైతులు నరసింహ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కి మాతృవియోగం

**మహబూబాబాద్,ల(నేటి ఫోకస్ న్యూస్)మే 04:**



పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మి బాయి (100) అనారోగ్యంతో బాధపడుతూ మధ్యాహ్నం 2:45 నిమిషాలకు వరంగల్ అరవింద హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు.



# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**– కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న పార్టీ నాయకులు**

**జవహర్ నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–దాస శ్రీధర్ మే 4:**

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం మేడ్చల్ జిల్లా, జవహ ర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాల్గవ డివిజన్ అంబేద్కర్ నగర్ లో డివిజన్ ఇంచార్జ్ పొలాస అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ డివిజన్ ఇంచార్జ్ పొలాస అశోక్,ఎస్సీ సెల్ సెక్రెటరీ వెంకట నర్సయ్య మరియు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికార ప్రతినిధి పొలా స సాయికుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారానికి చిన్నారెడ్డి శ్రీకారం

- శ్రీరంగాపురం రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- నాగసానిపల్లి, వెంకటాపూర్, జానం పేట్, షేర్ పల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన నాగసానిపల్లి, వెంకటాపూర్, జానంపేట, షేర్ పల్లి గ్రామాల్లో ఆయన మొదటి రోజు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధాని అయితే రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదం జరుగుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు బాగా కష్టపడి ఓట్లు వేయించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ నాయకులు గోవింద్ ఎస్సీ సెల్ కొంకి వెంకటేష్ పెద్దమందడి మండలం అధ్యక్షులు పెంటన్న యాదవ్ గోపాల్పేట మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు పెబ్బేర్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్ వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ పరశురాం ప్రవీణ్ రెడ్డి బాబా గడ్డం వినోద్ నరసింహ సొప్పరి రమేష్ చరణ్ కుమార్ గుండె మోని రాము మహేష్ రమేష్ మౌలాలి విష్ణు రామరాజు రామచంద్ర బహుజన రమేష్ ల్యాబ్ సురేష్ పాల్గొన్నారు.





## పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరాలి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- విద్యా కుసుమం సానియాకు ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పట్టుదలతో చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ లో 1000/960 మార్కులు సాధించి వనపర్తి టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం వనపర్తి పట్టణంలోని తన నివాస గృహంలో సానియాను శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఎంచుకున్న రంగాన్ని చేరుకోవా లంటే కృషి, పట్టుదల అవసరమని, శ్రద్ధ పెట్టి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు మెగా రెడ్డి వారికి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ భర్త తిరుపతిరెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి తో పాటు మరో 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయకులు రాములు వెంకటయ్య వద్దే వెంకటేష్ బాలపీర్ బోడికృష్ణయ్య రాములు తిరుపతయ్య రాఘవేందర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లోకి పెబ్బేరు ఎంపీపీ శైలజ కురుమూర్తి

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పెబ్బేరు ఎంపీపీ శైలజ కురుమూర్తి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి తన నివాసంలో ఆమెకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే అయ్యవారిపల్లి తాజా మాజీ సర్పంచ్ స్వాతి ప్రభాకర్ గౌడ్ మాజీ సర్పంచ్ లక్ష్మి దేవమ్మ తిప్పాయిపల్లి తాజా మాజీ సర్పంచ్ రమా మహేశ్వర్ రెడ్డి లతోపాటు మరో 200 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో ఆత్మ గౌరవం దక్కుతుందని అన్నారు. ఎన్నికల తర్వాత మరోసారి గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించుకుందామని వారికి సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ రామచంద్రారెడ్డి భాను ప్రకాష్ రెడ్డి రంజిత్ కుమార్ యాపర్ల రామ్ రెడ్డి సురేందర్ గౌడ్ వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవికే ఓటు వేద్దాం: ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికే ఓటు వేద్దామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణంలోని పాతకోట హనుమాన్ టెక్డి ప్రాంతాల్లో ఆయన మార్నింగ్ వాక్ చేసుకుంటూ ప్రజలను జాగృతం చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఓటు వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ ల కరపత్రాన్ని ఇంటింటికి వెళ్లి మహిళలకు అందించారు. ఎన్నికల తర్వాత వనపర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయచందర్ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కౌన్సిలర్స్ వెంకటేష్ బ్రహ్మం చారి ఎల్ఐసి కృష్ణ యాపర్ల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



